## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై
# గ్రామాల్లో ప్రచారం

- ఎమ్మెల్యే ఆలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల


కొత్తకోట : ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆల మంజుల


కొత్తకోట : ప్రచారం చేస్తున్న నాయకులు

కొత్తకోట, నవంబర్ 4 : సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని శనివారం ఆయన సతీమణి ఆల మంజుల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 9, 11, 12వ వార్డుల్లో ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, సంధ్య, పద్మ, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, నాగన్నసాగర్, ఖాజ మైనొద్దీన్, మహేశ్వరి, కోఆప్షన్ సభ్యులు వహీద్, వసీం, మిసేక్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు యాదగిరియాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ భాస్కర్, బాలకృష్ణారెడ్డి, మహేశ్, రాజుయాదవ్, వికాస్ పాల్గొన్నారు.

### సీఎం సభను విజయవంతం చేయాలి

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 6వ తేదీన సీఎం కేసీఆర్ విచ్చేయుచున్నారు. ఆట్టి బహిరంగ సభను విజయవంతం చేయాలని శనివారం 6వ వార్డులో కౌన్సిలర్ సంధ్య ప్రచారం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలను నెరవేరుస్తారని, జరిగిన అభివృద్ధిని వారు ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంటన్నయాదవ్, యాదయ్యసాగర్, తిమ్మన్న, వెంకటేష్, రవికుమార్, ఆంజనేయులు, వినోద్, అనిల్, విజయ్ పాల్గొన్నారు.


దేవరకద్రలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


భూత్పూర్ : ప్రచారం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి


మదనాపురం : కొన్నూరులో ప్రచారం చేస్తున్న జయంతి

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 4 : సీఎం కేసీఆర్ అమలు చేస్తు న్న సంక్షేమపథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంతోపాటు మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, మూడా డైరెక్టర్ రాజు, పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాలరాజు, నాయకులు సత్యం సాగర్, శివనంద్, రాము, రాధాకృష్ణ, యుగేందర్ రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, రాములు, బాలరాజు, ఆంజనేయులు, శివ, చంటి, ఆశన్న పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 4 : ఈనెల 6న దేవరకద్ర మండల కేంద్రంలో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి అన్నారు. శనివారం మండలంలోని కొన్నూరులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, మహిళా మండల అధ్యక్షురాలు అనురాధ, మహి ళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, మాజీ అధ్యక్షురాలు అర్చన, సర్పంచ్ శారధ, గ్రామాధ్యక్షుడు అచ్యుతరెడ్డి, శ్రీనివాస్, నర్సింహ, నాయకులు ఉన్నారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, నవంబర్ 4 : కరివెన గ్రామానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సాధించినందుకైనా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కరివెన గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలతోపాటు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధిని చూడాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాల నిర్వహణ సజావుగా జరుగుతుందని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభకు తరలిరావాలి

- మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్


పోతులమడుగులో మాట్లాడుతున్న సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, నవంబర్ 4 : ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ఉదయం 10గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని పోతులమడుగు గ్రామంలో మాట్లాడుతూ ఈ ఎన్నికలు తెలంగాణ అభివృద్ధికి, అభివృద్ధి విరోధుల మధ్యన జరుగుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ 55ఏండ్లుగా అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని గ్యారంటీలు ఇప్పుడు గుర్తుకు రావడం సిగ్గు చేటని విమర్శించారు. కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇచ్చి అభివృద్ధిని సాధించుకుందామని ఆయన సూచించారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ సాయిలు, నాయకులు సత్యనారాయణ, రమేశ్‌చందర్, వెంకట్‌రెడ్డి, వెంకట్రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

## రెండో రోజూ నామినేషన్లు నిల్

దేవరకద్ర, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శనివారం దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఒక్క నామినేషన్ కూడా దాఖాలు కాలేదని రిటర్నింగ్ అధికారి నటరాజ్ తెలిపారు. నామినేషన్ వేసెందుకు 12 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారు. కాని ఇప్పటి వరకు ఎవరూ కూడా నామినేషన్ దాఖలు చేయలేదన్నారు. అదే విధంగా మూడు వాహనాలను మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయ మైయిన్ గేట్ వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని పేర్కొన్నారు.

## బలవంతంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చారు


పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కౌన్సిలర్లు

కొత్తకోట, నవంబర్ 4 : కొందరికి ఇష్టం లేకున్నా కాంగ్రెస్ నాయకులు ఇంటికి పిలిచి శనివారం కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పారని శనివారం బీఆర్ఎస్ నేతలు రాజేందర్, వెంకట్‌రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ దేవరకద్ర నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. తిరిగి వారిని కౌన్సిలర్లు రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనొద్దీన్, తిరుపతయ్యలు వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అద్వాని శ్రీను, యేసు, సుభాశ్ పాల్గొన్నారు.

## కేవీకేలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు

మదనాపురం, నవంబర్ 4 : మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల (హైదరాబాద్) నుంచి 56 మంది మహిళా విద్యార్థులు తమ చదువులో భాగంగా మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రానికి శనివారం వచ్చారని కేవీకే శాస్త్రవేత్త సురేశ్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. శాస్త్రవేత్తల మార్గనిర్దేశకంలో విద్యార్థినులు గ్రామీణ వాతావరణంలో వ్యవసాయ పంటల సాగుపై అవగాహన పొందుతారని, 3 నెలలపాటు విద్యార్థినులు గ్రామాల్లో నివాసం ఉండి, రైతుల రోజువారి దినచర్యలను అనుసరిస్తూ, వ్యవసాయంలోని సాధక బాధలను తెలుసుకొంటారని పేర్కొన్నారు. తద్వారా పంటల ఉత్పత్తి, పంటల సస్యరక్షణ, మార్కెటింగ్ వంటి అంశాలపై, రైతుల సమస్యలపై అవగాహన పొందుతారని పేర్కొన్నారు. కేవీకే శాస్త్రవేత్తల నేతృత్వంలో కొత్తకోట మండలంలోని అమడబాకుల, పాలెం, కనిమెట్ట, వడ్డెవాట, రాయిణిపేట, పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, గుమ్మడం, రేవల్లి మండలం చెన్నారం గ్రామాల్లో విద్యార్థినులు బస చేస్తున్నట్లు తెలిపారు. కోకో పీట్( కొబ్బరి పీచు పొడి) వానపాముల ఎరువులు మిశ్రమాన్ని నారు తొట్టెలలో నింపడం, విత్తనం నాటడం వంటి అంశాలను కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సురేశ్‌కుమార్ ప్రాక్టికల్‌గా విద్యార్థినులకు వివరించారు.

## కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతి

దేవరకద్ర, నవంబర్ 4 : కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన కాశీపురం మైబు శనివారం తన పొలం వద్ద గొర్రె పిల్లలను వలల్లో పెట్టి ఇంటికి వచ్చాడు. దీంతో వలలో ఉన్న 12 గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు.

## కేసీఆర్ సభకు ప్రతి ఇంటి నుంచి తరలిరావాలి

మూసాపేట, నవంబర్ 4 : దేవరకద్రలో 6వ తేదీన నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రతి ఇంటి నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ కోరారు. మూసాపేట మండలం నిజాలపూర్‌లో సీఎం కేసీఆర్ సభపై స్థానిక నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుంచి తరలిరావాలని, అందుకు ముఖ్య నాయకులతో చర్చించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

కొత్తకోట, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు వీరిట్ యాప్‌ను వినియోగించుకోవాలని సీఐ ఓంకార్‌గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. దీని కోసం గూగల్‌ప్లే స్టోర్ నుంచి వీరిట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని స్కానర్ ద్వారా మద్యం బాటిల్ మూతపై ఉన్న స్టిక్కర్‌ను స్కాన్ చేసినట్లు ఆ బాటిలో ఏ మద్యం షాపునకు చెందిందో, దాని ధర బ్యాచ్ నెంబర్ తదితర వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఇదే సందర్భంలో అక్రమ మద్యం నిల్వలు సరఫరా మొదలైన ఫిర్యాదులను ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీనెంబర్ 18004252523కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు.

## మాక్ పోలింగ్

దేవరకద్ర, నవంబర్ 4 : మండల కేంద్రంలోని శ్రీవాణీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేషం విద్యార్థులకు లీడర్‌షీ, సామాజిక బాధ్యత, రాజకీయవ్యవస్థ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో వివిధ పార్టీల అభ్యర్థులుగా విద్యార్థులను నియమించి వారిచే ఎన్నికల ప్రచారం నిర్వహించి పాఠశాల అవరణలో మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.